
తెలుగు దిన పత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
ఖమ్మం
శనివారం 18-5-2024
పేజీలు :8





# ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు స్లిప్పుల పంపిణీ వంద శాతం పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్

ఖమ్మం ప్రతినిధి మే 17 ప్రజా జ్యోతి: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు సంబంధించి ఓటర్ స్లిప్పుల పంపిణీ వంద శాతం చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఆర్డీవోలు, తహశీల్దార్లతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నిర్వహణ, ధరణి పెండింగ్ దరఖాస్తులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్ కు, తమ ఓటు ఏ పోలింగ్ కేంద్రంలో వుందో తెలియాల్సిన అవసరం ఉందని, ఈ దృష్ట్యా ఓటర్ స్లిప్పుల పంపిణీ, నమోదైన ప్రతి ఓటరుకు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ సంబంధిత బిఎల్ఓ ద్వారా చేపట్టాలని, ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు పంపిణీ పురోగతిపై నివేదిక సమర్పించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేయాలని, ఏవేని చిన్న చిన్న మరమ్మత్తులు

మిగతా 2లో





2 లో

# 19న సత్తెనపల్లి రామకృష్ణ భవన్ ప్రారంభోత్సవం

- ప్రారంభకులు కేరళ మాజీ ఆరోగ్యశాఖ మంత్రి కెకె శైలజా టీచర్
- ముఖ్య అతిథి సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
- రెడ్ షర్ట్ వాలంటీర్లతో కవాతు - ప్రదర్శన
- ఖమ్మం హవేలీ అభివృద్ధిలో సీపీఐ (ఎం) కీలకపాత్ర
- సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

# టెస్కో ద్వారా రాష్ట్రంలో శానిటరీ నాప్‌కిన్ తయారీ యూనిట్ల ఏర్పాటు మంత్రి తుమ్మల

**ఖమ్మం ప్రతినిధి మే 17 ప్రజా జ్యోతి:** టెస్కో ద్వారా రాష్ట్రంలో శానిటరీ నాప్‌కిన్ తయారీ యూనిట్ల ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. అకాల వర్షాల వలన రైతులు పంట నష్టపోకుండా ప్రతి జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మార్కెటింగ్ మరియు గిడ్డంగుల సంస్థ గోదాములపైన సోలార్ ప్యానెల్స్‌ను ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. ఖమ్మం మార్కెట్‌ని అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధునికరించేలా చర్యలకు ఆదేశాలు జారీ చేశారు. కొహెడ పండ్ల మార్కెట్ నుండి అంతర్జాతీయంగా పండ్ల ఎగుమతులు జరిగేలా అన్ని మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని మంత్రి ఆదేశించారు. బుగ్గపాడు మెగా టెక్స్ టైల్



పార్కులో వచ్చేనెలలో పరిశ్రమల ప్రారంభోత్సవం దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు.

